త్తుంగోదారయశుల్సభాసదులు సంస్తుత్యస్వభావులై
యుంగాయుం గవిపల్కు లన్ని యిట నావహః కూడె మోదంబుగన్.

కావున దత్ప్రకరణప్రయోగంబు మహామోదదాయకంబు గాఁగలదు.

సూత్రధారుఁడు:—అట్లగు నేని యీఋతు వధికరించి గీతం బొక్కటి నాడుము.

నటి:—ఆర్య ! ఇదె భవన్నిదేశం బనుష్ఠించెదను.

(పాడుచున్నది)

క. * మలయానిలమిళనోత్కట, కలమదకలకలవిరావకలకంఠంబై
లలితమధులుబ్ధషట్పద, మిల మధువు ప్రమోదభరము నిగురెత్తించెన్.

సూత్రధారుఁడు:— నటీ! నీవు పాడినగీతంబు కడురసావహంబై యొప్పె. ఈ వసంతాగమమును నేను వర్ణించెదను వినుము.

ఉ. చారువనస్థలీనవవసంతవివాహమహోత్సవంబునన్
సారసబాణవహ్ని శుభసాక్షిక మై తగుదానియందు నా
సారపికద్విజావళులు జాతముదంబున మాటిమాటికిన్
జేరి మనోహరధ్వనులఁ జెప్పెడి మంగళమంత్రసంతతిన్.

నటి:—(శ్లాఘించుచు)

ఆర్య ! మీర లొనరించినమధువర్ణనంబువలన వివాహోత్సవంబునందు ద్విజవరులు మంత్రపఠనంబు సేయుదు రనునర్థం బేర్పడుటం జేసి మధుమంతపురాధిపతి యగు విక్రమవంతునికూఁతురు మదనసేనకు వేదవిదాశీర్నినాదమనోహరంబుగఁ బరిణయంబు జరుగుట యభివ్యజ్యమానం బగుచున్నయది.

సూత్రధారుఁడు:—నటీ! అది యిప్పు డెట్లు జరుగును? మదనసేనయందుం దమకంబుచే దాని విద్యాగురువు గౌతముఁడు దానితోఁ గలయ నువ్విళులూరుచున్నవాఁడు. రాజపుత్రి యందు కొల్లదు. బ్రాహ్మణుండును గడు మోసగాఁడు. అలంతింబోవు వాఁడు గాఁడు.

† (నేపథ్యంబున)

---

* మలయానిలముసంబంధపడుటవలనఁ దద్దయు మీఱునందపుటామ్రముఁ గొని కోవెలలు కలకలధ్వనులు సేయుచున్న వని యర్థము.

† నేపథ్య మనఁగా:—గాయకులు మొదలగువా రుండెడు యవనికాంతస్థలము:

చ. అనుపమరామణీయకవిహారపదం బగు మోముదమ్మియుం
న్ననుతనవాభిరూప్యరమ వేడుకఁ గుల్కెడునంగయష్టియు
న్ననృతవిలాసవైభవమునంగు సెలంగెడుకొను నొప్పునా
వనజదళాక్షిఁ గూడి సుఖవారిధిఁ దేలనిజన్మ మేటికిన్.

సూత్రధారుఁడు:—(నేపథ్యంబువలనికి దృష్టులు నిగుడించి శంకించుచు)

ఆ! ఇదె వచ్చుచున్నవాఁడు గౌతముఁడు! మోసగాఁ డని తన్నుం బల్కిన పల్కు వినియెం గాఁబోలు! అట్లగు నేని సాయముడుఁ గినుకఁ గాంచు.

నటి:—ఆర్య! ఇతఁడు గౌతముఁడు గాఁడు. తన్నేపథ్యదారి యయి చనుదెంచు మనమణికంఠుండు.

సూత్రధారుఁడు:—నటీ! నన్నుసయిత మించుకభ్రమపఱచిన యితనియభినయ చతురత కడు నభినందనీయంబు. ఇఁక మన మనంతరకరణీయంబునకుం బ్రయత్నింపం జనును. పోవుదము రమ్ము.

అని నిష్క్రాంతులైరి.

* ప్రస్తావన.

---

(గౌతముఁడు ప్రవేశించి)

ఆ! రాజసుతయగుమదనసేనరూపరేఖావిలాసంబుల నేనెంతని నణాపఁగలవాఁడ.

ఉ. పూర్ణశశాంకబింబమును బోలెడుముద్దులుగుల్కు మోమున
న్బర్ణితశోణపరక్త ధవళాయతచంచలనేత్రపద్మముల్
వర్ణితచంచలాలకలవాసి సెలంగెడునంగయష్టియుం
దూర్ణమవెట్టిదిట్టలను దూలఁగఁ జేయవె మానసంబులన్.

కటమనోహరాంగి నాతో విద్యాభ్యాసంబు సేయం గడంగినకొన్ని నాళ్లకు.

సీ. ఇంచుకించుక మించుచంచలభావంబు విప్పువాల్గన్నుల మెప్పు గుల్క
శ్రీకరంబై స్మరస్మేరవిలాసము ల్ముఖపంకజంబున మురువు లీన
వస్మిలితంబులై యుదుటుసూపఁ గడంగుకుచకోరకంబులు గులుకులొలుక
నసమగ్రమయి యొప్పునరుణంపుచుఱిగి యధరబింబంబున నందగింప

---

* ప్రస్తావన యనఁగా:—సూత్రధారుఁడు నటితోనొండె, నటునితోనొండె, విదూషకునితోనొండె మాటలాడుచుం జిత్రోక్తులం దనకార్యంబు నుడువునెపమునం బ్రస్తుతకథోపక్షేపణము గావించుట. దీని కాముఖ మనియుం బేరు.

నం దలిర్భక్తిగలదిగాన నా ప్రియసఖి మదనసేనకది యేమనుకొనునో యని తలంచి యెఱిం గింపక యుండెను. ఎప్పుడేని యీ పాఱుండు పదరిపైఁ బడఁ గడఁగునని భయంపడుచు వీరిరువురసన్నిధానంబు వదలక మెలంగుచున్నదాన. నాగోరుచుండినరాజు ముదలయు నేటి కయ్యె. ఇఁక నాకుం గంటికిం గూరుకు పట్టు. బ్రాహ్మణునికి వృత్తాంతంబు దెలి పెదను.

(పరిక్రమించు)

ఆ! ఈబ్రాహ్మణుఁడు మదనసేనయం దాసయిడి కడు నిడుములు పడుచున్న వాఁడు.

ఉ. నిద్దుర లేక రక్తరుచినిర్భరమై కనుదోయి యొప్పెడిన్
దద్దయు మేను పుష్పశరతాపము హెచ్చుటఁ జిక్కె వైళమే
ప్రొద్దును జింతచే జడత పుల్కలు నుష్ణము లైనయూరుపుల్
పెద్దయు నీతనిం దొడరి పీడితుఁ జేయుచునున్న వక్కటా.

ఈమందప్రతిభుం డంపరానిపండున కెల్లుసాచుచున్నాఁడు. కఠోరం బగు రాజాముదలను వెఱఁగంది పదరక బాధలుపడుచుండెడిని. ఈయడియాసయుని త్తఱిని వర్తింపంబోయెడి.

(ప్రకాశముగ)

బ్రాహ్మణోత్తమా! వందనము!

గౌతముఁడు:—ఓసి గుణమాలినీ! అభీష్టప్రాప్తిచే నలరుచుండుము. విశేషమేమి?

గుణమాలిని:—పెదవిప్రోత్తముఁడా! నీపలుకులు వ్యర్థంబులగునే! మీర లీవేళఁ *ప్రియార్థంబు పడయఁబోయెదరు.

గౌతముఁడు:—(స్వగతంబులో ఆత్మగతమున.)

ఈగుణమాలిని పలికినపలుకు; మదనసేన నాయందుం బ్రియంబుం గొనియున్న దనునర్థంబును సయితము బోధించుచున్నది. అట్లయగునేని యింతకంటె శ్రేయంబు వేఱొండు గలదా!

(ప్రకాశముగ)

ఓసి! ప్రియార్థంబను నీనుడివినపుడుంబు బహువిధార్థంబుల బోధించుచు నుద్దిష్టార్థంబును దెలుపమిం జేసి మానసంబునకు ద్వైరార్తిఁ గల్పించుచున్నయది. దానివివరింపుము

*ప్రియార్థము:—'ఇష్ట మయినధనము' అనునది పైకిఁ దోఁచునర్థము. ప్రియ యనఁగా నిష్టురాలైననాయిక. దమాసమగునర్థ మనఁగా 'తరుణ్యాత్మకవస్తువు' అను నది గూఢార్థము.

బుఱ్ఱబుద్ధి యగునీభర్తృదారిక కింకను పీనికపటం బవగతంబు గాకయున్నది. నేను తనమాట నలుపనిలోపమున నొట్టువెట్టి చెప్పెను. ఇఁకఁ బోక తప్పదు. ఇప్పుడు నాతి విస్పష్టంబుగ నీయర్థంబుఁ దెల్పుచుం జనియెద.

(ప్రకాశముగ)

వారు వచ్చునంతలో నేమికావలయునో యది యగును.

అనుచు నిష్క్రాంతయయ్యె.

మదనసేన:—ఓమహాత్మా! ఇంతదనుక నొక్కనాఁడేని యీగుణశాలిని మద్వచనంబునకు మాఱు పల్కియెఱుఁగదు. ఇప్పు డట్లు సేయకుండుటకుం గతం బెద్దియో! ఆ యర్థం బటుండనిండు.

ఓమహాత్మా! మీ కిప్పు డిట్టిజ్వరార్తి దుర్భరంబై పెరుగుటకుం గారణం బేమొకో?

గౌతముఁడు:—(మందస్మితము సేయుచు)

ఓకామినీమణి! యిది యిట్లు పెరుగుటకుం గారణంబు వ్యాధితత్త్వం బెఱింగి చికిత్ససేయం గడంగుటకు లేకపోవుటయే!

మదనసేన:—ఓమహాత్మా! నాకంద్రిక్కడ నుండువైద్యులు కడు సామర్థ్యముగల వారు. వార లియ్యెడకు రాఁగాఁ గలగుణం బెఱింగి ప్రతీకారంబు సేయుదురు. మీకు శరీరారోగ్యంబు గలుగుట కెద్దియే నీఁబూనియున్నదానను.

గౌతముఁడు:—(మోమున వింత యగువిలాసముతో)

ఓకలువకంటీ! ఈ వ్యాధితత్త్వంబు వైద్య లెఱుంగునది గాదు. దీనిని గుదుర్పుటకు వారు తగరు. నా కారోగ్యంబు గల్గుట కెద్దియైన నిచ్చెద నని నీవాడినపల్కు సత్యంబు గావించెదవేని నా కీజ్వరార్తి యడంగు. కానిచో నంతకంతకు దుర్భరంబై ప్రాణాంతంబుం జెందించు.

మదనసేన:—మహాత్మా! అడి తప్పిపోవుటయుం గలదే! కులపాలికాజనంబున కిది తగునే! మీకు దేహారోగ్యంబు గల్గుట కేదియే నీ నున్నదానను. ఈవేదనం గుదుర్చుటకు వైద్యులు దగ రని యానతిచ్చితిరి. మఱి యెవ్విధంబున నీజ్వరార్తి యడంగు?

గౌతముఁడు:—ఓమదవతీవతంసమా! నాకుం గలిగియుండు వేదనకుం బ్రతిక్రియ వినుము.

చ. కమలదళాక్షి నీదు బిగికౌఁగిటఁ జేర్చి యురోజచర్చిలో
త్రమునవతుంతుమంబును నుదారత మైఁ గలయంగ నొత్తి నా

మితధనంబు లొసంగి తమకడ నుంచుకొని పోషించెదరు. బ్రాహ్మణపోషణంబు సేయు వారల వారసిభగవంతుండు గాచుచుండుఁ గాదే! బ్రహ్మరక్షోభిభూత యగు నా ముద్దులపట్టి నిట్టియనరుని గాంచినవాఁడు గౌతముఁడు సూవే! ఇతండు చేరువకుం బఱ తెంచినకతంబున నారక్కసుండు నాకూఁతుం బాసి పోయెనోటు!

(ప్రకాశముగ)

ఓ పట్టీ! దైవవశంబుచే బ్రహ్మరాక్షసునివలన విముక్తవయితివి. ఇప్పుడు నిన్ను వెండియుం బుట్టినదానవుగా ననుకొనియెదను. గుణమాలినిని నాకడ కంపితి వంటివి. అది నాయొద్దకు రాలేదు. ఆ చేటి నాసకాశమునకుం జేరునంతలో నే నాస్థాన మండపమును బాసి వేఱొండుమార్గంబునం జనుదెంచియుండుదుం గాఁబోలు?

మదనసేన:—తండ్రీ! అట్లయిన మీర లియ్యెడ కిప్పుడు సనుదెంచుటకుం గతంబేమి?

రాజు:—పుత్రి! వినుము నేను కొన్నినిమిషములకాలమునకు ముందు సభాస్థలంబున నుండునప్పుడు కౌశికుం డనుమనయాస్థానజ్యోతిషకుఁడు త్వరితగమనంబునం జనుదెంచి నాయిచ్చునర్ఘ్యాదికంబు నొల్పరికించి నన్నుం జూచి యిట్లనియె. ఓరాజా! నీముద్దులపట్టి మదనసేన కుత్తరక్షణంబున బ్రహ్మగ్రహాభియోగంబుచే నెడరు దొడరం బోయెడిని. ఆయెడరునం గావ నీ వయ్యబలకడ కఱుగం జను. జంపు సేయం జనదు. నీపుత్రికజన్మపత్రికం బరికించుచుండి గ్రహసంచారానురూపముగ సంప్రాప్తంబు గాఁగల యీయెడరు నామానసంబున కదాటునం దోఁచ నది నీకు దెల్పి తత్ప్రతివిధానంబును గావింప నిట యతిత్వరితగతిం జనుదెంచినవాఁడ. అని చెప్పఁగా నే నదరిపడి చాతురగ్రాహిణివలన నీ వియ్యెడకుం జనుదెంచియుండుట యెఱింగి ససంభ్రమముగ నిట పాదసంచారమునఁ బరువిడుచు నేతెంచితిని. దైవవశంబున నీవు సురక్షితవై యుండం గాంచితిని. ఓయమ్మ! నీ వియ్యెడ నుండి గురుదక్షిణ లన్నియు సమర్పింపం జాలవు. కంచుకియు పరిచారికాసమానీతంబు లైననానావిధరత్నంబులును ధనంబులును వస్తువాహనాలంకారాదులును వెవ్వేఱ నీవిద్యాగురునకు సమర్పించు. నీవు బ్రహ్మగ్రహాభియోగజనితం బగుభయాతిరేకంబునఁ గడు నలసటం జెంది యున్నావు. వైళంబ నాతోఁ జనుదెంచియుండు పరిచారికాజనంబు గొల్వ నీయింటిమొగసాలంబునకుం దేఁబడ యుండుకరేణుకాన్తమంబు నధిష్ఠించి నీతల్లికడకుం జనుము.

మదనసేన:—తండ్రీ! అట్లే! (అనిపరిక్రమించుచు, ఆత్మగతమున.)

ఇప్పుడు జరిగినమదీయజనకసమావేశంబునం గనుంగొన గుణమాలిని కరము చతురతం బ్రవర్తించినవిధంబు మానసంబునకుం దోఁచుచున్నది.

ఆ! మదనసేనకు మగని సంపాదింపుమని రాజు నుడివినపుడువు గొంతసంతసంబునం గైకొంటినో! అంతసంతాపంబు వడుచున్నాఁడను. ఎంతకష్టము సంభవించినను దాని కోర్చుకొని మఱియుం గొన్నిదేశంబులు సంచరించియైన మదనసేనకు గర్వంబడంగ నేనుద్దేశించినవానిం దెచ్చి పెండ్లిసేయవలయునని పద్దు పట్టితినే! కట్టా! నా యభీష్టంబు నెఱవేఱుట యెట్లో! అభినవమన్మథసమానం బగురూపంబు గలిగి కరము మూర్ఖాత్ముండై యుండెడువాఁడు గదా మదీయాభిప్రాయంబు తుదముట్టించువాఁ డగును. అట్టివాఁడు దొరకుట కడు దుర్లభంబై యున్నది. పెక్కుదేశంబులు దిరిగి యుర్వైనవాఁడు సేకూరమి మరలి మధుమంతపురసమీపకాంతారంబుం జేరి యున్నాఁడ. ఇకఁ నెయ్యెడ వెదకుదు? ఉద్దిష్టకార్యంబనుమాలతావిరహంబున నాయాసప్రద మయినకారణంబుచే మనంబునం గలయుల్లాసంబు దక్కె. ఏపనులయందు నిటికర్తవ్యతాజ్ఞానంబు స్ఫురింపకయున్నది. నేఁ దలంచియుండువాఁడు బ్రహ్మక్షత్రవంశములలోనివాఁడు గాక నీచకులజాతుండైనను తోడ్కొనిపోయి యుత్తమవంశజుం డనిబొంకియైనఁ గార్యము ముగింపవలయు. నాతోఁ జనుదెంచియుండు సారథి జయసేనుఁడు బహుదినములుగా నొప్పుకొనకయుండి దేశాటనశ్రమంబున కోర్వక తుద కిట్టివానినేని రాజున కల్లుండని తోడ్కొనిపోయినం జాలు నని తలంచి నాతో నో యార్య గౌతముఁడా! రాజపుత్రికి వరుని సంపాదించుటయందు నీ కేఁకఁ బ్రతిజ్ఞాలాభిప్రాయము గలవాఁడఁ గాను. నీవు నన్నెట్లు పొమ్మన్నను నా కిష్టమే! ఎట్టివానినైనం దోడ్కొని వైశంబ యూరికిం బోయి చేరుట నాకుం బ్రియంబు. ఏపనిజరిపినను జేనికి సమాధానంబు సెప్పవలసినవాఁడవు నీవ యైయున్నాఁడవు. అని నుడివి శిథిలప్రయత్నుండై యుండెడిని. ఇఁక నాసేయుపని కడ్డంకియు నుండదు. అయిన నేమి సేతు. రూపవంతుండును లేఁబ్రాయముగలవాఁడును దొరకినచో వానిని సువేషాలంకృతునిం గావించి పండితుం డని చెప్పి నికృతిమెయి నాబుద్ధిచాతుర్యంబున రాజును రాజపుత్రిని భ్రమింపంజేసి వానికి మదనసేన గంఠముసూపున ట్లొనర్తు. జరగవలసిన కార్యంబుగతి యిట్టిదే! ఇట్లైనం గాని దానిగర్వం బడంగదు. ఇప్పు డీకాంతారంబున ననేకతరుషండమండితంబగుదానియందుం బ్రవేశించి దూరదేశప్రయాణాయాసంబు వాయం గొంతసే పుండి సురభికుసుమరాజివిరాజితం బగువనరాజిం గాంచుచు; రథరథ్యంబుల నేటినీటం గడిగి పచ్చనిపచ్చిక కడుపార మేపి జయసేనుఁడు రథంబునకు రథ్యంబులం బూన్చి తోలుకొనివచ్చునంతదనుక గాలంబుఁ గడపెదను.

(దూరమునకు దృష్టులు నిగుడించి)

కుటిలభుజుఁడు:—ఓరీ యొందఱు గారు. అం దొక్కతయే నీకుఁ బెండ్లా డుగునది.

లంబభుజుఁడు:—ఇసీ ! ఒక్కతె నా కెందుకు ! మనచుట్టాలలో నెవ్వఁడైన నిరు వురకు ముగ్గురకుం దక్కువగఁ బెండ్లి సేసికొనినవాఁడు గలఁడె ? ఒక్కతెను జేసికొనుట గారవంబునకుం గొఱంత కాదా !

కుటిలభుజుఁడు:—ఓరీ ! ఒకతెను మగఁడవైన నంతకుం బైనజూచుకొన వచ్చును. దానికిఁ బై మాటలు గదా నీవు సెప్పునది. ఇప్పుడు కూచములు నఱుకుటకుం బోదము రా!

లంబభుజుఁడు:—అట్ల కానిమ్ము.

(అని గొడ్డలిమొదలగు కొఱముట్టులు గైకొని.)

ఓరీ యింకబోదము రమ్ము.

(పరిక్రమించుచున్నారు.)

గౌతముఁడు:—ఇయ్యెడ నెఱుకలు దిరుగుచున్నట్లు దోఁచెడి. వీరలుండుచను పయిఁ సమీపమున నుండం బోలును. కొంతదూరము సని వారిం జూతము.

(పరిక్రమించి లంబభుజునింగాంచి ఆశ్చర్యం బభినయించి)

ఔర ! ఇట్టి యుత్తమలక్షణవంతుం డగుమహాపురుషుని నింతదనుకఁ గాంచినది లేదు. ఏమి వీనిగాంభీర్యము ! వీనినగుమొగం బున్నతభ్రూయుగశోభితంబు నళినీకాల లోచనద్వయశోభావిభ్రాజితంబు నీషచ్చలితకుటిలనీలకుంతలావృతనిటలతటఫలకామనో హారంబును నయి సౌందర్యలక్ష్మీనివాసం బగుకమలంబు నాఁ బొలుపారుచున్నయది. కర్ణంబులు దోస్తంభడోలాయమానంబులై యొప్పెడిని. భుజార్గళంబులు జాను భాగ పర్యంత ప్రలంబంబులై యతిమనోహారంబులై పొల్చెడి. ఉరంబు కడువెడందదయి యానందంబుం గూర్చెడిని. ఈలక్షణంబులును దేజంబును గనుంగొన నితండు బలవ త్కారణంబున నీయెఱుకలలోఁ జేరినవాఁ డనియు రాజకుమారుండొండె బ్రాహ్మణ కుమారుండొండె నిట్లు కిరాతులతోఁ గలసికొనియున్నాఁ డనియు విస్పష్టం బయ్యె డిని. ఇట్టియాకారంబుండియుం నా కేమియు నుపయోగము లేదు. మూఢుఁడు నై యుండవలెఁ గా ! వీఁ డట్టివాఁడు నయ్యేనేని నాశోరిక పండినయదియు. ప్రాయి కంబుగ నిట్టివారు మూఢులై యుండరు. ఇంచుక తడసి చూచిన వీనియోగ్యతయుం బెల్లడి యగును.

(అనినిలువంబడుచున్నాఁడు.)

లంబభుజుఁడు:—ఓరీ ! కుటిలభుజుఁడా ! నే నీచెట్టున కెక్కెద. నీ వాచెట్టున కెక్కుము.

గాంతు. కన్యకాంతఃపురంబు వెడలునప్పుడు నా కైనదుర్నిమిత్తంబు లి ట్లగుటకు సూచకంబైగదా పొడమె. ఇది యెటులగియె కాబోలు గుణమాలిని నాకుం బ్రాణనిర్విశేష యగుసఖి యుత్సాహంబుమాని యనుపదము చింతం గూరుచుండియున్నది. అది యెఱుంగకయ ప్రవర్తించుచుంటి.

(విచారంబుతో)

ఔరా! యే నెంతయవిమృశ్యకారిణిని. లోకంబునం బ్రాయికంబుగ నెల్లవారును స్వప్నంబున నైనరణరణకంబున ననుభావితార్థంబులు వచించుటయుం గలదు. అట్టులుండం బోలదా! కొంతదనుక నారసి చూచినం గాని నిక్కంబు దెలియదు.

(అని సమీపమునకుం జనుచున్నది.)

లంబుజాఁడు:—(శయనంబున మోకరించుకొని కూరుచుండి, రాజపుత్రింజూచి బెదరుచు, ఆత్మగతంబున)

అయ్యలూ! ఏమి యిదుమ గర్తె?

(ప్రకాశముగ)

అసాదు! బలుటక్కరిదయ్యమురా యిది! ఓరి! పోలిగాఁడూ! ఓరి! మారిగాఁడూ! కీదయ్యమును మన మెప్పుడు గాని సూచియుండలేదురో! ఓ రన్నా! ఇది మిణువురుంబురువులదయ్యమురా! ఓరి బాలిగాఁడూ! ఇది యొంటం తళతళ లాడుమిణువురుంబురువుల నతికించుకొనివచ్చినదిరో.

(నలువలంకులు సూచుచు, ముందుఁ దాఁ గొనితెచ్చి పెట్టుకొన్నచిత్రవస్త్రంబులు శయనంబున నయ్యెయ్యెడల నుండువానిని బ్రోఁగుజేసి దగ్గఱ నుంచుకొని, రాజపుత్రింజూచి)

ఓసి దయ్యమా! బలునొయ్యారంబుతోఁ బయింబడం గడంగెదవే! ఓసీ! యిదెచూడు. కీబట్ట లన్నిం గట్టి యొకపెట్టున నీమోరఁ బగులం గొట్టెదను. చూడు నాయేటు?

(అని బట్టలు దిండుగాఁ జుట్టుకొనుచున్నాఁడు.)

మదనసేన:—(ఆత్మగతమున)

కట్టా! మనంబున కొకలీరున నాశ్వాసంబుఁ గల్పించుకొంటిని. అదియుం విపృత్తం బయ్యె. ఈతనిపలుకులవలన నితఁడు దయ్యాలతోడను గాడిదెలతోడను వసించు వనచారి యగుమోటుమానిసి యని నిర్ధారితం బయ్యెను. ఆ! ఇంక నేమి సేయంగలదానను.

(చింత నభినయించుచు)

ఇతండు దూరదేశప్రయాణాయాసపరిశ్రాంతుండై గాఢనిద్రారణరణకంబు వీడక తాఁ జూచిన్నవస్తువుల నిప్పుడు తడవుచున్నాఁ డనియుం దలంపవచ్చు. ఏదియెంతు వీనిం జేయి వట్టుకొనిగాని యడిగి తెలిసికొనం బోలదు. వీఁడు లేచి యూడనిబాడం గడంగెడిని.

(అని దరసకుం జేరుచున్నది.)

లంబభుజుఁడు:—(బెదరుచూపులం జూచుచు)

ఓటక్కరిబూచీ! మోసమున దగ్గఱకుం జేరి పట్టుకొనం బోయెదవో! నీజిత్తులే సెయుంగనా! ఈయెఱుక యలంతిగ నీకు దొరకు ననుకొంటివో!

(అని శయ్యాతలంబు దిగి బట్టలదిండును చేతం బట్టుకొని తిరిగితిరిగి చూచుచు నౌడుగువాటునకు జనుచున్నాఁడు.)

మదనసేన:—(సశోకముగ, ఆత్మగతమున)

ఇది యితనికి నిద్రావేగజనితం బయినరణరణకంబు గాదు. స్వాభావికంబు. వీనిమాటలవలన వీఁ డెఱుక యని తెలిసె. అక్కటా! ఈమదనసేనజన్మంబు ఎంతటి దీనదశావిశేషవిదూషితం బయ్యె! అత్యుత్తము లగురాజసత్తములవంశంబునం జనించి యొకకిరాతునికిం గొంగు వేయవలసివచ్చెఁగదా! చాలుంజాలు! మదనసేనజన్మంబులు దాని జననీజనకులవంశంబును గడతేరినయదియ. ఇట్టి యతినీచకులునికిం గంఠంబు నూపవలసివచ్చినమదీయదుర్భాగ్యంబు కఠోర మగుదావవహ్నియందుం గ్రాచక శుద్ధిం బొరయదు. ఇప్పుడు ప్రియసఖులు సమీపమున నుండి పెనుసొదం జేర్చిన నందుం దుమికి యీహృదయతాపంబు వాపికొనంగలను. నావిధివైపరీత్యంబు వారల దవ్వులకుం గొంపోయె. ఏమి సేయుదును? ఎల్లి యెవ్వరిమొగంబుగాని యెట్లుగాంతును.

(వితర్కంబులో)

ఇతనియనవద్యం బగురూపంబుంగన నుత్తమవంశసంజాతుండని యెంచింగించుచున్నది. సత్తమము లగుజాతిరత్నంబులు కృత్రిమరత్నంబులతోఁ గలసికొని యుండుటయుం గలదు. అ ట్లేహేతువుననో నితఁడు కిరాతులతోఁ జేరియుండు నోకో! ఇది యూరయంజనును. ఉత్తమవంశజాతుం డయ్యెనేని మజ్జనకులంబు దోషాస్పదంబు గాక యుండుఁగా! కాదేని నావలన నీరాజవంశంబు యశోవిదూరం బయ్యె నని యనుకొనం జనును.

(అని వెండియు నాలంబభుజునిదరసకుం జేరం బోయెను.)

(ప్రకాశముగ)

ఓ సత్తమా ! ఇవి జంత్రపుంబొమ్మలు. రాజపుత్రికలు గారు.

లంబభుజుఁడు:—సరి! సరి! ఈబితానసే యెక్కొక్క కొక్కొక్కటి సెప్పుచుండు దురు కాఁబోలు ! తొలుత నే వచ్చినప్పు డొకలంజె పూలుగుచ్చినత్రాటి నొకదాని నాయుబుతఁ బడవేయ నదియ రాజకూఁతు రనుకొంటిని. ఆబాపనయ్య నాకుం జెప్ప నప్పుడు రాజకూఁతురు బలితంపుకంపుగలిగి మెత్తనైయుండు నని నాకుం జెప్పె. అంత నది గాకపోయె. నీవు మాత్రము రాజకూఁతుర వని నమ్మం గారణమేమి ?

మదనసేన:—(ఆత్మగతమున)

ఇతఁడు సెప్పునట్టిబాపనయ్య ఎవ్వఁడో! క్రమంబుగ నెఱుంగవలయు.

(ప్రకాశముగ)

ఓ సత్తమా ! ఏను రాజపుత్రిక ననుటకు నాకుం గలసౌందర్యాదిగుణంబు లట్లుండ సకలవిద్యలయందును సామర్థ్యము సంపాదించి యున్నదాన నగుటయుం దార్కాణయగు.

లంబభుజుఁడు:—(సోత్సాహముగ)

ఓసీ ! ఎల్లచదువు లెఱుంగుదు ననుచున్నావుగదా ! గడ యెక్కి దొమ్మరియాట యాడఁగలవా ! ఎగిచి యెగిచి పులుఁగులం బట్టం బోదువా ! కొండలపేటుల కెక్కి మెండుగఁ బెజ్జలు గొట్టి తేనియలు పట్టంగలవా ! కొఁతపేళ్లు చీలిచి గంప లల్లంగలవా ! గాడిదెలను మేపుకొని రాఁగలవా !

మదనసేన:—(ఆత్మగతమున)

ఔర ! ఇవియా విద్యలు? అరణ్యకు లగునెఱుకల తుజవైనవి యీవిద్యలు !

(ప్రకాశముగ)

ఓ సత్తమా ! నీనుడివినవి నాగరికు లభ్యసించునవి గావు.

లంబభుజుఁడు:—ఆ! అలాగా! ఆనాగరికవిద్య లెట్లుండునో చూపెదవా.

మదనసేన:—సత్తమా ! అట్లే తెలిపెదను. ఆనాగరికవిద్యలలో నుత్తమంబు గానము. అందు వీణావాదనంబు కడుమనోజ్ఞము. అదివినుము.

(వీణియం గైకొని స్వరసంయోజనము సేయం దంత్రులు సవరించుచున్నది.)

లంబభుజుఁడు:—(ఆత్మగతమున)

ఈబాలిమాలినబేల యీసన్నంపువానిం ద్రెంపలేక యిడుమ గుడుచుచున్నది. ఇదియ కాఁబోలు నాగరికవిద్య యన్నది. ఇది యెఱుంగనా !

లంబభుజుఁడు:—ఓసీ మాయయ్య యెఱుకలతేఁడు; వికటఫాలుం డనువాఁడు. మాయమ్మ సెలబాల యనునది. ఈ యూరికిం జెంగట నుండునడవిలో మాచనుప యున్నది.

మదనసేన:—ఓసత్తమా ! నీవు వారలకుం బుట్టినపట్టివా !

లంబభుజుఁడు:—ఓసి ! కాను.

మదనసేన:—(కడుసంతసంబుతో ఆత్మగతమున)

నే నితఁ డుత్తమవంశసంభూతుండై యుండనోపునని తలంచినతలంపును సరమూర్థంబగునేమో ? ఎఱుకలకుం బుట్టినవాఁడఁ గా నని యితఁడు వల్కుటచేఁ బావకజ్వాలాదూయమాన మగుచుండుపాదపము జలభరితం బగుజలదంబునుఱుమునం బోలె సంతసిలుచున్న దానను. కల తెఱం గెఱుంగం జనును.

(ప్రకాశముగ)

ఓ సత్తమా ! కా నంటివే ! అప్పటి కీవు కిరాతులతోఁ గలసినవాఁడవే కదా ! ఎవ్వనికిం జనించితివి ? ఎట్లు బోయలలోఁ గలసితివి ?

లంబభుజుఁడు:—ఓసీ! అవి యెల్ల నామనంబునకుం దోఁపవు. ఇంతకు మాపాఁగెవు వారలొండొరు లాడుకొనినది యేను విన్నాఁడ. అది యిప్పుడు బుద్ధికిం దోఁచెను. చెప్పెదను దెలిసికొనఁగలవా !

మదనసేన:—ఓ సత్తమా ! తెల్పుము.

లంబభుజుఁడు:—ఓసీ ! వినుము. ఒకనాఁడు మాయమ్మకడ కొకయెఱుకత వచ్చి నన్నుం జూపుచు వీఁడు మీగూడెమును జేరిననాటినుండి మీలగ్గగు లెట్లున్నవి ? యని యడిగిన మాయమ్మ యిట్లనియె. ఓసింగీ ! కప్రేలుం జేతుల వాఁడు మాలోఁ గలసినదాదిగ మాచనుప యన్నిటం గడు పెంపు వడయుచున్నది. మా తోడుకులు లెక్కకెక్కువ యయ్యె, దేహారమునం గూడినసొమ్ము పెలుచనైనది. వీఁడు గాయుచుండుగాడిద లన్ననో తండతండంబులై మెండుకొనుచుండెడిని. ఇంతకంటె మనకుం గావలసినదేమి ? వీఁ డిందుఁ గాలిడినవేళ యెట్టిదో కాని యొక ముదుసలిగోద యైనం జచ్చినదిగాదు. అట్లుండ మా కేమి తక్కువ ? అనఁగా నా కొరవంజి యోసెలబాలా వీఁడు కడలేని సిరిగలగొప్పవంగడంపుం బిడ్డం డని యెంచం బోలు ? వీఁ డుండినచోటు లెల్ల నిట్టు లుండునుపో ! మోకాళులదనుక వ్రేలుకాఁడుచేతులు గలవాఁ డుండుచోటుల సిరి కరంబు పెంపు వడయుచుండు. మఱియు నొక విషమానము గల దది వినుము. ఏనో కవిలాతికిం బోయి యుండి యయ్యెడ నాప్రోలి మన్నీనిమంతిరికుమరుం డెఱుకలలో గలసినవాఁడని విని యతనిరూపుంగల తెఱంగునం దెలిసికొని వచ్చినదాన. ఆ విన్నవాని

యందం బెల్లి నీవిన్నవానియం దున్నయది. ఇతం డామంతికొమరుండై యుండంబోలు సుమీ! అనఁగా మాయమ్మ యెట్టివా రెఱుంగుదు రనఁగా నా యెఱుకలసాని మా యమ్మతోనో సెలబాలా! ఆ కొమరుండు మీ బిడారమునం జేరుకొన్నవాఁడని యూరియూ విలాతులవార లాడుకొనుమాటలు నే వినియున్నదానను. కాన నుడివితిని. అని చెప్పి తనయిచ్చం జనియె.

మదనసేన:—(కడుసంతసంబుతో ఆత్మగతమున)

ఒక మహనీయవంశంబునం బుట్టినవాఁ డితని కిట్టిసురూపసంపద గలుగుట యెట్లు? నాతర్కం బభ్యుదయోదర్కంబయ్యె. నా సామర్థ్యంబున నితని నఖిలవిద్యాపారంగతునిం గావించి యితనితో సుఖించెదను.

(ప్రకాశముగ)

ఓసత్తమా! ఒకబాపనయ్య నిన్నుం గొట్టించె నంటివే! ఆపాఱుని నీ వెఱుంగుదువా!

లంబభుజుఁడు:—ఓసి! యెఱుంగుదును. వాఁడే న న్నీనగరంబునకుం దోడ్తెచ్చినవాఁడు. ఒకనాఁడు వేకువఁ బాపనయ్యలు కొందఱు నిప్పురగులంబెట్టి యేమేమో గొణఁగుచు నెయిబోసిరి గదా! అందనుక నాయొద్దనయుండి వాఁడు దనయింటికిం జనియె. ఇకమరలి వచ్చెదనని పోయినవాఁ డింతదనుక మొగముఁ జూపక యుండెడిని.

మదనసేన:—(ఆత్మగతమున)

నావిద్యాచార్యుండు గౌతముఁడె తనయభీష్టంబు నెఱవేఱనికారణమున నా యందుం గోపగించి విద్యాధికునిం బెండ్లాడెద నన్న నామనోరథంబునకుం బ్రతిగా విద్యాగంధశూన్యుని నొక్కని నెద్దెమానిసినిం దెచ్చి నాకుం బతిచేసి నన్ను దుఃఖ పెట్టవలయు నని తలంచి తనమనోగతి కనుగుణుం డగునితని నన్వేషించి తోడ్తెచ్చి నాకుం బతిచేసె. ఇట్లొనర్చి తనసూడు దీర్చుకొనియె. ఇఁక నితని నెవ్విధినైన విద్యాభూషితునిఁ జేసితినేని మన్మనోరథంబు సిద్ధప్రాయంబు. ఇప్పు డితనికిం గ్రమంబుగ విద్యలుగఱపుటకుం దగుసమయంబు గాదు. దేవతానుగ్రహంబునన యితని కియ్యది లభింపఁజేయఁ దగును. బహుదినములనుండి నాయుపాసించుచుండిన కాళిమంత్రంబును మదీయకులగురుప్రసాదాసాదితంబగు దాని నితనికుపదేశించి యింతకాలంబు నాయొనర్చిన పురశ్చరణఫలంబు నొసంగిన నితఁడు కాళికానుగ్రహపాత్రుండై యఖిలవిద్యాపారంగతుఁ డగును. చేయందగుకార్యం బిదియ. నిశ్చితమొయి నిది సేయంజనును.

దర్పసారుండు:—(ప్రవేశించి)

కట్టా ! కవిని సమయింపం జేసిన ప్రయత్నంబు వమ్మయ్యె !

పోని మ్మాయర్థంబు? కాంచనమాలాప్రాప్తికిఁ జేసిన ప్రయత్నంబులు ఫలోన్ముఖంబులుగా నుండ నది యే మయిన నేమి ?

ఉ. కాంచనమాలఁ గాంచి మదిఁ గామశరాహతిఁ గుందుచుండఁ గా
నంచితమైత్రి వేత్రవతి యాత్మహితం బగుమాటఁ జెప్పినన్
మించినకౌతుకంబునను మీనవిలోచనఁ గూడవచ్చితిన్
పంచశరుండు నాపయిఁ గృపావశతం గనె నేమి భాగ్యమో !

(నలువలంకలు నిరూపించి)

దైవవశంబున నీయుపవనంబును జనవర్జితంబై యున్నది.

క. కృతకోరకము వివిక్తము, సుతనువు ప్రేమమునఁ గూర్చె శుభగతిఁ గన నా
యతనుఁడు దయఁజూచెను న, న్నతులితమోదాద్రిశిఖర మారోహింపన్.

ఏలకో తడవయ్యెఁ గాంచనమాల రాకున్నయది !

(కాంచనమాలావేషధారియై యర్జునుండు ప్రవేశించె.)

అర్జునుఁడు:—(ఆత్మగతమున)

ఏను భోజభూపతినియోగం బనుష్ఠించువాఁడ. కామాతురుండై పశుగతిం ప్రవర్తించు నీదర్పసారు నవమానితుం జేసెద. వీఁ డీరసాలపాదపంబుమాటున నుండి కాంచనమాలరాక కెదురుచూచుచున్నాఁడు. నావచ్చినజాడ లెఱుంగఁడు. నాపోలకువ యెఱుకపడెనేని త్వరితగతిం బఱతెంచు. కాన ఎలింగించెదను.

(ప్రకాశముగ)

ప్రియసఖి వేత్రవతీ ! మధురవచన నీతో నీకాంచనమాల కృతకోరకోద్యానవిలోకనోత్సుకతం జెలంగుచున్నది ; దీనిం దోడ్కొనిచని యీవనంబుసొంపుఁ గాన్పింపుము ; ఏను దేవికార్యంబునకుఁగాఁ జనవలసియున్నది యని చెప్పి నీచేతికి న న్నప్పగించినందుకు నీ వీయుపవనంబునన న న్నొంటి విడిచి పోతివి. ఇదేనటే చెలిమి ! తగిది యని యూరయక పోతివి. ఈయుపవనంబు వివిక్తం బయియున్నయది గాన నదిపోరు. కానిచో నేమిగతి కావలె ? ఇట్టి మోసగత్తె వని యెఱుంగుదునేని నీతో నేను రానే రాను.

(నలువలంకలు దిలకించున ట్లభినయించి)

(సంభ్రమముతో)

దర్పసారుఁడు:—(చివ్వెఱపడి, కొంతసేపూరకుండి, దీనాననుండై, ఆత్మగతముగ)

ఆ! మోసపోతిని. ఏమి సేయవచ్చు! కామాంధులకు జ్ఞానంబు మాసియుండు నన్నది యథార్థంబయ్యె. ఇఁక నీయూరనుండి రాజు మొగంబుం గాంచుటకంటె నవమానం బేమియు లేదు. ఇఁక నింటికిం జనుట యుక్తంబు గాదు. నిజనగరంబున కరిగెదను.

(అని నిష్క్రాంతుం డయ్యె.)

భోజుఁడు:—(సంతసంబులో)

దేవి! ఈ మానహీనుని నూరువెలువఱుప నెంచియుఁ గమలాలయకు మోమోడి యట్లు సేయకుంటిని. ఇప్పుడు విధివశంబున వీఁడె మనపత్తనంబు వదలి పోవలసినట్లయ్యె. ఇఁక నాయెదుటికి రా మోమోడును. కాంచనమాలాకవీంద్రులవృత్తం బారయుదము నగరునకుం బోదము. మధురవచనకదళకుం గలాలాప నంపి వృత్తంబుఁ దెలిసికొందము.

(అని నిష్క్రాంతులైరి.)

కాళిదాసచరిత్రప్రకరణంబునందు సప్తమాంకము సంపూర్ణము.

శ్రీ ర స్తు

# కాళిదాసచరిత ప్రకరణము

---

## న వ మాం క ము

(భోజుఁడు లీలావతియుం బ్రవేశించుచున్నారు.)

భోజుఁడు:—దేవి ! ఈదిన మేను విద్వత్సభయం దుండునప్పుడు శంకరుం డనుకవివరుండు సనుదెంచి యొకపద్యంబు వచియించె. అందు కలరి యేను వానికిం బండ్రెండులక్షలధనం బొసంగితిని. అట్లు లొసంగినందుకు మదీయహృదయగతం బగు కారణం బెఱుంగక కవులు తదితరు లగువారు విచ్ఛాయవదనులై ఈరాజు సమస్తశాస్త్ర విచక్షణు లగుతమకు లక్షధన మిచ్చుటయు గ్రామ్యకవి యగు శంకరునికిం బండ్రెండు లక్ష లిచ్చుటయు నాతనియవివేకం బని యనుకొనుచు నాయం దసూయాకులులై కోపంబు దీపింప వర్తించుటం గాంచి యేను నాకుపితులకడ నుండం జన దని తలంచి రాజ్యకార్యవ్యాజంబున నింటి కేతెంచితిని. వారలకుం గలిగినయాగ్రహం బుపశాంతం బయ్యెనో లేదో యెఱుకపడకున్నది. తెలిసికొన నగును. ఈ పరిచారిక నొకదాని నంపి నాచామరగ్రాహిణిని సీత యను దాని రప్పింపుము.

లీలావతి:—ప్రాణనాథ ! అట్లయె.

(అని కలాలాపం గాంచి)

ఓసి! నీవు సభకుం జని సీతం దోడ్కొని రమ్ము.

కలాలాప:—దేవీ ! ఇదె నీయానతిఁ జరిపెదను.

(అని నిష్క్రమించి వెండియుం బ్రవేశించి)

దేవ ! ముఖ్యామాత్యుం డార్యుండు బుద్ధిసాగరుఁడు జలపూరితసువర్ణకుంభంబులు మోచుకొని యుండుబ్రాహ్మణులతో వాకిట నిలిచి భవద్దర్శనంబునకు వేచి యున్నవాఁడు.

భోజుఁడు:—(సంశయించుచు, ఆత్మగతముగ)

ఇప్పుడు వృద్ధ యగుబుద్ధిసాగరునితల్లి కాలగతిం జెందియుండుకతంబునఁ దదూర్ధ్వ దైహికకృత్యంబుల వ్యాపృతుండై యుండవలసినవాఁడు బుద్ధిసాగరుం డిందులకుం

మనోహరంబగు కవితాచమత్కృతి యున్నంగాని సంతసింపఁడు. ఆఛాందసుల కీగంధమే తెలియదు. వేదశ్రోత్రము లగుబ్రాహ్మణవర్యులు రాజుకడకుం జనుదెంచి యాశా భగంబుం గాంచి చనియెదరే! యని మానసంబు చింతాకులం బగుచున్నది. ఇందు కేమి సేయనగు?

(చింత నభినయించి, తలయూచి)

సరి! ఇది యీవిధంబున జరిపినచో సర్వము సమంజసంబ యగును. రాజు కడ నాకవిరా జుండుకాలంబున ఛాందసబ్రాహ్మణులం బ్రవేశ పెట్టినచో వారలంనుం గలలోపంబును గవి సమరసపెట్టు. బ్రాహ్మణులును భగ్నాశులై చనరు. చేయందగు కార్యంబిదియ. ఇప్పుడు పగ లపరాహ్ణంబు దాఁటె. సాయాహ్నంబు ప్రవృత్తం బయ్యెడిని. కవియు సభయందు యున్నవాఁడు. రాజునకు వృత్తాంతంబు నివేదింతము. ఇదె దేవియుండు నంతఃపురము.

(ప్రవేశమభినయించి, ముందుకు దృష్టులనిగుడ్చి)

అదె మహీభర్త మహావాతాయనాంతరోపవిష్టుండై యుపవనమారుతంబుల సేవించెడిని. సమీపమునకుం జనియెదను.

(అని యుపసర్పించుచున్నది.)

(వాతాయనాంతరోపవిష్టుండై భోజుండు ప్రవేశించుచున్నాఁడు.)

భోజుఁడు:—(ఆత్మగతమున)

ఏఁ జెప్పిపంపి కడుఁ దడవయ్యె నిందునక సీత రాకున్నయది. కవుల కలహం బిందనుక నివృత్తంబు గాకయుండుసే!

సీత:—(రాజుసమీపమునకుం జని)

మహారాజ! జయంబు గల్గుంగాత.

భోజుఁడు:—ఓసి! సీతా! నిన్నే తలంచుకొనుచుంటిని. వచ్చితివి. కరంబు సంతసం బయ్యె. నేను మధ్యాహ్నమునకు ముందు నిన్ను రమ్మంటిని. నీవు తడవయుటకుం గారణం బేమి?

సీత:—మహారాజ! తా మేయర్థంబు నన్నడుగం బిలిపించితిరో? ఆయర్థం బప్పటికి సాంతంబు గాకయుండె. శంకరకవికి మహారాజు పుద్రేందులక్షలధనం బొసంగిన కారణంబునఁ బ్రవృత్తం బగువిద్వత్కలహంబు కలాలాప సనుజెంచి దేవి యాజ్ఞాప్రకారంబుఁ దెల్పునప్పటికి నివర్తింపక యుండెను. కవులు బరస్పరము గల హించుకొనుచు సభాభవనంబుం బాసి పోకుండిరి. అందుచే రా ననువుపడకయుండె.

భోజుఁడు:—సరే! వారలవివాదం బిప్పటి కెట్లు నివర్తించెదో తెల్పుము.

సీత:—మహారాజ! మీరు సభాభవనంబుఁ బాసినయనంతరము తత్పూర్వ మంతః క్రోధపరీతులై లోలోపలన కలహించుకొనుచుండిన యాకవులకుఁ గ్రోధాగ్ని యుద్దీపితంబయిన నంతట నొండొరులు రోషపరవశులై వాక్కలహంబునకుం గడంగి ఈసర కవియజ్ఞత యేమి? వీని నిటఁ గొలుచుట యవమానకరము; సకలవేద శాస్త్రవిచక్షణులమై త న్నాశ్రయించుకొని యుండుమనకు లక్షధనమే యిచ్చెను. మనవలె సమర్థుఁడుగాక గ్రామ్యకవి యగుశంకరునికిం బంచ్ద్రెండులక్షలధనం బొసంగె. పాత్రాపాత్ర వివేకంబు లేనివీఁ డిచ్చిన నేమి? ఈకుండిన నేమి? ప్రభు వవివేకమతి యయిన నాతఁ డగుమంత్రులయందుం బెడమోము పెట్టి ఖలులకుం జోటిచ్చినవాఁ డగునేని యయ్యోడసజ్జనులు సేరం జనదు. అని యివ్విధంబునం బల్కుచు మూఁడవయామంబు గడచుదనుక సభాభవనంబు వదలి పోకుండిరి. అప్పుడు,

సీ. మణిగణమండిత మహనీయకుండల కలితకపోలయుగంబువాఁడు
మృగమదపంక సమ్మిశ్రితకమలయజసాంద్ర చర్చితతనుచ్ఛాయవాఁడు
కనకదివ్యాంశుకకల్పిత ప్రావరణానూనరుచులచే నమరువాఁడు
శృంగారరస మిట్లు రంగారఁ బరిణామ మొందెనో యని చెప్పనొప్పువాఁడు

గీ. కవిత యీరీతి దేహంబుఁ గాంచె నొక్క
వరవిలాసంబు మూర్తితో వఱలె నొక్క
యనుచుఁ జూడఁగఁ దగునట్టియందగాఁడు
వచ్చె సభ కొక్కసత్కవివల్లభుండు.

ఇట్లు సనుదెంచినవాని; మహీవలయంబునకుం దిగినమహేంద్రుండునుంబోని వాని; నాకవిశిఖామణిం గాంచి యావిద్వత్సభ భయంబును గౌతుకంబును జెంది యుండె. అతఁడంత నందఱకుం బ్రణామం బొనర్చి భోజభూపతి యెక్కడ? అని యడిగిన సౌధాంతరంబున నున్నాఁ డని సభాసదులు బదులు సెప్పఁగా నతఁడు పండితులం గాంచి మీరలేల కుపితులై యున్నారని ప్రశ్నచేసి యందుకుం గారణంబుఁ దెలిసికొని యి ట్లనియె.

ఓపండితులార! శంకరకవికి రాజు పంద్రెండులక్ష లిచ్చె నని మీ రనుకొనం జనదు. భోజునభిప్రాయంబు మీ కెఱుకపడినది గాదు. భోజుండు మానసంబున శంకరునిం బూజింపం దొడంగియుండినవాఁడు గానఁ దత్సమయసన్నిహితుఁ డైనశంకరుని యందు నేకాదశరుద్రు లున్నా రని యవ్వారల నొక్కొకలక్షచేతను శంకరకవి నొక

మిత్రమా ! ఈవిప్రులు కేవలము ఛాందసులు. తాము గణించిన వేదవాక్యము లను లౌకికఛందము లని వచించెదరు. వీరలయజ్ఞానంబుం గాంచిన మానసంబునకు వెగ టయ్యెడిని. ఈరెండువాక్యములను జేర్చి సరసంబుగ నొకశ్లోకము వచింపుము.

కాళిదాసుఁడు:—మహారాజా! వినుము. వీరలు వచించినవాక్యములలో "అణో రణీయాన్" అనువాక్యము మొదటను యజ్ఞోపవీతం అనుదానిని కడపటను జేర్చు కొనిన నానుడువువాక్యము నడుమ సరిపడివచ్చును. ఎట్లన.—

* శ్లో. అణో రణీయా న్మహతో మహీయా, న్మధ్యం నితంబశ్చ యదంగనాయాః,
తదంగహారిద్ర నిమజ్జనేన, యజ్ఞోపవీతం పరమం పవిత్రమ్.

భోజుఁడు:—(సంతోషపరవశుండై కాళిదాసునిం గౌఁగిటం జేర్చుకొని)

ఓమిత్రమా ! కాళిదాస ! కవి వన్న నీవ కావే ! ఇట్లు సరసంబుగ వచియించు వాఁడెవ్వఁ డున్నాఁడు ? ఇట్టి సరసాగ్రణి వగు నీకుఁ బ్రియతమావిరహం బుండంబోలదు.

క. నవనీతమువంటిది యీ భువి, సరసులహృదయ మెప్పుడు పూఁబోడులతోఁ
గవఁగూడి మెలఁగకున్నను, నవనవదుఃఖాగ్నిశిఖల నలిఁ గంది చెడున్.

నీవును బ్రియావిరహంబునం గుందుచున్నా వని మధురవచనాబోధితయై లీలా వతీదేవి నాకుం జెప్పినయది. నీవు దయితాసహితుఁడవై సుఖంబుం గాంచుచుండం

---

* టీ. యదంగనాయాః = ఏకాంతకు, మధ్యం = నడుము, అణోః = సూక్ష్మ మునకంటె, అణీయాన్ = కడుసూక్ష్మమో ! నితంబశ్చ = పిఱుందు, మహతః = గొప్పదానికంటె, మహీయాన్ = కడ గొప్పదియో ! తదంగ...మజ్జనేన:—తత్ = ఆకాంతయొక్క, అంగ = తనువున నలందుకొనియుండు, హారిద్ర = పసుపునందు, నిమజ్జనేన = మునుంగుటచేత, యజ్ఞోపవీతం = జన్నిదము, పరమం పవిత్రం = కరము పరిశుద్ధము. అతిసూక్ష్మ మగుమధ్యంబు నతివిపులం బగునితంబంబులును గలకాంత కర ముత్తమమత్తకాశిని యై యుండకపోదు. అట్టిదానిఁ గౌఁగిలించుకొనిన నద్దానియంగ సంగత మగుసున్నపుపున మగ్నమైన జన్నిదమే పరమపవిత్రమైనజన్నిదము,

ఈశ్లోకమునకు సరియయిన యాంధ్రపద్యము:

ఉ. ధారుణి చేలతాంగికి నితంబయుగంబును గొనుదీవెయుంక్,
హారిమహత్త్వకంటెను మహత్తనఁగా నణువైనదాని కిం
పారునణుద్వయారు మన నందముమీఱును దానియంగకా
శ్రీరమగ్నమైనయలపెల్లవుజన్నిదమే పవిత్రమా.

భోజుఁడు:—వీర్యగుప్తుఁడా! ఏ నుద్యోగించిన కార్యంబునకు నీ వనుకూలించెదవో? లేక ప్రతికూలించెదవో? ఈయర్థం బెఱుఁగఁ బ్రచ్ఛన్నవేషంబునం జనుదెంచితిని. అదియెఱింగి నన్నుం బ్రకాశితుం గావించితివి. నీవు నన్నుఁ గనిపెట్టుటయందుఁ బ్రమాదపడి నను గవికామినిం గాచుటయందుఁ బ్రమాదంబుం జెందవయితివి. అందుకుం గర మభినందింపవలసియున్నది సుమా!

వీర్యగుప్తుఁడు:—ఓభోజభూపతీ! ఇది నాయొనరించినపున్నియపుంబాట. బ్రాహ్మణపత్నియం దపరాధంబు సల్పియు మిత్రపత్నియందు విప్రియంబు సల్పియు శుద్ధిం బొరయువాఁడు గలఁడె! అట్టియశ్రేయంబు నాకుం గల్గక యుండుటకంటె లగ్గొండే మిగలదు. అదె కనుంగొనుఁడు; మదనసేన తపంబుసల్పుచుండువిశేషంబు; మన మీనాతి వసించుచోటి కుత్తరమున నుండుతమాలకుంజంబుమాటున నుండి యారాజసుతసేయు నుగ్రతపశ్చర్యావిశేషంబు లరయుదము.

(ఎల్లవారును దమాలకుంజంబుమాటునకుం జనిరి.)

భోజుఁడు:—మిత్రమా! కాళిదాస! నీప్రాణదయిత యనుభవించుక్లేశంబుం గనుంగొంటివే!

ఉ. కన్నులనుండి బాష్పములు గ్రందుగ దారలుగట్టి పైపయిం
జన్నులపైన నుండు తెలిసన్నని చేలమునందు గారఁగా
నన్నన వెక్కి వెక్కి తనయాసకుఁ ద్రోవలు లేక స్రుక్కెడిన్
పున్నెపుదీవి గాలగతిఁ బొల్పుఁ దొఱంగు తెఱంగు దోఁపఁగన్.

కాళిదాసుండు:—(కన్నులనుండి బాష్పంబులు గార నూరకుండె.)

(కాళికాదేవిమ్రోల నుపవిష్టయయిన మదనసేన ప్రవేశించెను.)

మదనసేన:—(శోకంబుతో)

కట్టా! యేమిసేయుదు. ఏఁ జేయంబూనిన ప్రతంబును ముగిసినయది.

ఉ. ఆరసి నేఁ గఠోర మగునట్టివ్రతంబుల నాచరించితిన్
భూరిదయామయాంతరకు భూతపతీందునిభాస్యకు న్మహో
దారకు నాయెద న్దయ యధన్యయెదన్ బొడసూపదయ్యె నే
నేరహి జీవితంబు ధరియించుదు మించుదు నాథుఁ గాంచుదున్.

కొన్నిదినంబులకైనను ప్రాణనాథునిసమాగమంబు దొరకదా యను నడియాస బలవం గాలంబు గడపుటకు ననువు లేకయున్నది.

ఉ. భూరమణుండు సాధుజనపూజ్యుఁడు గాన నను న్యథార్థసం
చారిణిఁ గాఁ దలంచి వ్రతచర్యకు సమ్మతిచేసినాఁడు ని
స్సార మదయ్యె సువ్రతము సత్వరత న్నరపాలుతోడ నే
మేరయొనర్చినట్టితఱి మే లడఁగన్ జనుదెంచె నేటికిన్.

ఇంక నేవిధము లగునెపంబులును జెప్పుచుఁ గాలంబు గడప నవుగాదు.

ఉ. ఏమి యొనర్పఁజాలుదు మహీపతికి న్బదు లేమి సెప్పుదున్
భూమిని నాఁడు కూఁతురయి పుట్టుటకంటెను రోఁత లేదు ని
ష్కామత నుండుటల్క్రూఱత గాదు వృథాగతిఁ బట్టె నేమముల్
వేమఱు నామనం బధికవేదనకు న్వశమై యడంగెడిన్.

భోజుఁడు:—మిత్రమా! కాళిదాస! వింటివా నీ ప్రాణప్రియ సెప్పువచనంబులు. దీనివలన నీకామిని తనపాతివ్రత్యంబుం గాచుకొనుచుండినతెఱం గేర్పడ లేదా!

కాళిదాసుఁడు:—ఔను.

కాంచనమాల:—దేవి! ఈసుదతివచనంబులవలన నాదయితునిదయిత మదనసేన యని యేర్పడుచున్నది. సమీపమునకుం బోయి దీనివృత్తాంతం బారయుదము.

(ఇరువురును మదనసేనకుఱంగటకుం జనుదెంచుచున్నారు.)

మదనసేన:—(ఎదుటికి దృష్టులు నిగుడించి, ఆత్మగతంబున)

ఈకాంతామణు లెవ్వరో యెఱుంగను. వీరిం గనుంగొనుడు నామనంబునం గల నిర్వేదంబు శాంతిం జెందుతెఱంగున నున్నది. కారణం బెట్టిదియో యెఱుంగఁబడదు.

లీలావతి —(మదనసేనతో)

ఓయవ్వ! నీ వెవ్వతెవు? ఏకారణంబున నిట్లు తపంబు సల్పెదవు!

మదనసేన:—ఓయవ్వలార! ఈమందభాగ్యవృత్తాంతం బేల యడిగెదరు? అది విన్నమాత్రాన మీకును సంతాపంబు గల్గు.

క. ఏమందు నాయభాగ్యము, కామిని భూతలమునందుఁ గాంతలలోనన్
శ్రీమహిత నగుచు మగనిన్, గామునిభుం గోలుపోయి గాఱియపడెదన్.

లీలావతి:—ఓజవ్వని! నీవచనంబువలన నీవు కళాచంద్రునిపత్ని వగుమదనసేన వని యెఱుఁగంబడియెడి. మాకుం దోఁచినయాయర్థంబు యథార్థంబె.

మదనసేన:—ఓయవ్వ! ఔను. ఎట్టివారిం జేపట్టిన నేమి! తలవ్రాత యెవరికేనిం దప్పింపం దరంబగునే! శ్రియఃపతిపుత్త్రుని జేపట్టినరతికిం బ్రియవిరహంబుదప్పనం

యని తలంచి భయంపడి పాతివ్రత్యంబుఁ గాచుకొన నెంచి బలంబులం బడం బోరుడితి. మఱి యొందు తలంప నాకనకాంగి మఱియొందు దలంచినయది. దీని ననర్థంబు వాటిల్లనున్నయది. ఇది నివర్తింపఁజేయఁ బెరవారలు తగరు. మిత్రమా! కళాచంద్ర! నీవె చని యీదారుణసాహసంబువలన నీసతి నివర్తింపఁ జేయవలసినవాఁడవు. ఇందాలస్య మొనర్పందగదు. వైళంబ చని యాశ్వాసితఁజేయుము. ఇతరునిం గాంచిన నిపుడు సిగ్గుపడును గాన నే రాఁజనదు.

కాళిదాసుండు:—అట్లయ.

(అని త్వరితగతి మదనసేన కెదు రేగి)

ఉ. కోమలి యీయనర్థమునకు న్గడఁగ న్జన దూరడిల్లుమీ
నీమది దుఃఖసంతతుల నేఁ డిటఁ బాయుము; కూడునే బళా
సామజయాన కిట్టియతి సాహసవృత్తుల వెప్పుడైన నీ
కోమహిళాలలామమ సమున్నతి నన్గనుగాళిదాసుఁడన్.

ఉ. చంద్రముఖీలలామ భవసాగరరత్నమ నీవు కాయముం
సాంద్రతరార్తిచేఁ దొఱఁగఁ జక్కఁదనంబున కిక్క లేదు ని
స్తంద్రసురూపలక్ష్మికి నిధానము లే దిఁక మీఁదటం గళా
చంద్రుని కేది దిక్కు గుణసంపద లిం కెట నుండు నుగ్మలీ.

మదనసేన:—(భయమోదలజ్జాసంభ్రమంబులతో నిలువంబడి చూచి, ఆనంద బాష్పపులకపోల యగుచు)

నాథ! జయంబగుఁగాత.

కాళిదాసుండు:—

క. లలనా బాష్పస్తంభిత, గళవైకల్యకుటయ నాకుఁ గడువడి జయముల్
గలిగింతు నింక నాకు, ల్గలవె భవల్లాభగరిమకంటె న్శుభముల్.

మదనసేన:—ప్రాణనాథ! మీరలు ధారానగరంబున నున్నట్టులు వింటిని. ఇప్పుడియ్యెడ కెట్లు [illegible].

కాళిదాసుండు:—ఓ ప్రాణదయితా! ధారాపతి యగుభోజభూపతిసహాయంబు యీక్షేమమునకుం గారణంబు.

మదనసేన:—(సత్వరముగ)

ప్రాణనాథ! అభోజభూపాలునియందు [illegible] ఏమి?

కాళిదాసుఁడు:—ప్రాణవల్లభా! మనయందుం గలప్రేమభరంబున సామహీపతియుం బాతనిదేవి లీలావతియు నియ్యెడకు వచ్చియున్నారు. ఆబ్రాహ్మణకాంతారూపంబున నీతో నింతకుం దొలుత మాటలాడినతరుణియె లీలావతీదేవి! ఈవీర్యగుప్తుండును నాకు బాల్యసఖుఁడు. ఇతఁడు నీవు నాసతివయితి వని యెఱింగి నిన్ను నాకు సమర్పింప నీకడకుం జనుదెంచినవాఁడు గాని యితరకారణంబునం గాదు. అది యెఱుంగ కీవు భయంపడితివి.

మదనసేన:—(లజ్జతో ఆత్మగతమున)

ఆ! వీర లిందుం బూనుకొనక నాకుఁ బ్రాణనాథుని సంప్రాప్తి గలుగంబోదు.

(లీలావతీదేవికి దగ్గఱి ప్రకాశముగ)

ఆర్యా! మదనసేన నిదె వందనమాచరించెదను.

(అని నమస్కరించె.)

లీలావతి:—ఓమదనసేనా! రాజపుత్రి! ఇఁక వెడఁబాయక నీనాయకునితో సుఖింపుము.

మదనసేన:—ఓయార్యా! ఏ నింతకుం దొలుత ని న్నెఱుంగక యథోచితవిధానంబుఁ జరుపకుంటి. ఆయపరాధంబు క్షమింపం గోరెద.

లీలావతి:—ఓమదనసేనా! ఈనాతియ నీదయితునిప్రణయిని యగుకాంచనమాల. ఇదియ నీదయితునివిరహవ్యథావిశేషంబు మాకుం దెలిపి మ మ్మియ్యెడకుం దోడ్తెచ్చినది. దీనియందు నీవు సమాజస్నేహం బుంచందగు.

(అని కాంచనమాలకరంబు మదనసేనకరంబున నుంచి పట్టుకొనుచున్నది.)

మదనసేన:—ఆర్యా! నీనియోగంబునకు నడ్డంకి గలదే!

(కాంచనమాలకరంబుఁ దనకరంబునం దెమల్పుచున్నది.)

మదనసేన:—ప్రియసఖి కాంచనమాలా! నాకు నీకంటెం బ్రియవయస్యలుగలరా!

క. పతి యస్వాయత్తుం డని, మతి వెఱఁగి తదీయ మైనమక్కువఁ దీర్పన్
సతి యెవతె గడఁగు నో, కృతమతి కాంచనమాల యిట్టిమాన్యవు నీవే.

భోజుఁడు:—(కాళిదాసునికడకుం జనుదెంచి)

ఓమిత్రమా! కాళిదాస! మహాకవీ! మదనసేనాజీవితనిబంధన! వినుము.

చ. సుమసుకుమారగాత్రిని విశోభితపుణ్యచరిత్రఁ గాంచి తీ
వమలినకీర్తితో నిచట నప్పుడు నెప్పుడు బాపురంబునన్

